www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక



# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 15, నవంబర్ 2024 పేజీలు: 04

# పాలకుర్తిలో కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనాల సందడి..

## ఆప్యాయతలతో పులకరించిన పాలకుర్తి

- ఉత్సాహంలో కాంగ్రెస్ కార్యకర్తలు
- స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ముందడుగు వేస్తున్న ఝాన్సీ యశస్విని రెడ్డి
- హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి పరామర్శల వెల్లువ..

పాలకుర్తి, (నేటి ఫోకస్ దినపత్రిక)-నవంబర్ 15:

మాట తుటాకన్న బలమైంది.. హామీ అను బాంబు కన్నా శక్తివంతమైంది. వాటి విలువ తెలిసిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల మిగతా 2లో..







# శ్రీ సోమశేఖర ఆలయంలో నేడు అఖండ జ్యోతి

- హాజరుకానున్న ఉత్తరకాశి పీఠాధిపతులు, మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి
- ముస్తాబైన శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం
- అఖండ జ్యోతి దర్శనానికి భక్తులు తరలిరావాలి: ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు

4 లో..





# 30ఏళ్ల తర్వాత జన స్రవంతిలోకి

- మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ మహిళా సభ్యురాలు లొంగుబాటు

2



నేటి ఫోకస్ న్యూస్
శుక్రవారం 15, నవంబర్ 2024





# పాలకుర్తిలో కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనాల సందడి..








(మొదటిపేజీ తరువాయి..)

యశస్వీనిరెడ్డి నిరంతరం శ్రమిస్తూ.. ఇచ్చిన మాటకు కట్టుబడి..హామీలు అమలు చేస్తు ముందుకు సాగుతున్నారు. మాటకు ఎదురుచూస్తే పేదలు, హామీలతో ఆశలు అల్లుకునే అన్ని వర్గాల ప్రజల మోహంలో నవ్వులు పూయిస్తున్నారు. ప్రతి గడపను, ప్రతి ఒక్కరిని పేరు పేరున పలకరిస్తు నిజమైన ప్రజాప్రతినిధులుగా పేరుతెచ్చుకున్నారు. హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఎమ్మెల్యే మామిడాల యశస్వీనిరెడ్డి. అన్ని రకాల పువ్వులను ఒక చోట పేర్చినట్లు, పాలకుర్తి, తొర్రూర్, దేవరుప్పుల, కొడకండ్ల, రాయపర్తి, తదితర మండాలలోని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఆహ్వానం పలికి, వేదికలు ఏర్పాటు చేసి, ఆప్యాతలు పంచుకుంటు ఆత్మీయ సమ్మేళన సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళన సభలలో ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు, యువతకు ఉద్యోగాలు, ఇతర సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అమలు చేసే తీరు, హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిలు ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని వారికి సహాయ సహకారాలు అందిస్తున్న తీరును, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వారు ఏవిధంగా కృషి చేస్తూ.. ముందుకు నడిపిస్తున్న తీరుపై ఆత్మీయ సమ్మేళన సభలలో హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పై పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు, ప్రజలు ప్రశంసలు కురిపించారు. కాంగ్రెస్ నాయకులు పార్టీకి కోసం కష్టపడేవారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్, డైరెక్టర్ల ఎంపిక నిదర్శనమని రానున్న రోజుల్లో పార్టీకి అంకిత భావంతో పనిచేసే వారికి ఇతర నామినేటెడ్ పదవులు ఇచ్చేందుకు అధిష్టానం పరిశీలిస్తున్నట్లు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. యశస్వీని రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు విష ప్రచారాలను తిప్పికొట్టాలని మరియు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉస్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పని చేస్తామని జై కాంగ్రెస్ జై ఝాన్సమ్మ జై యశస్వినిరెడ్డి నివాదాలతో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభలలో నినాదాలతో హెూరెత్తించారు. ఇంకా పలు ప్రాంతాలలో ఆత్మీయ సమ్మేళన సభలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో మా కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేసారు..రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో ప్రజలోకి ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు తీసుకెళ్తూ కార్యకర్తల గెలుపు కోసం నేను, మరియు ఇంచార్జి ఝాన్సీ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపిసుకుంటాం అని హామీ ఇచ్చి కార్యకర్తలో ఉత్సహాన్ని నింపారు...

## హనుమండ్ల ఝాన్సీరెడ్డి పరామర్శల వెల్లువ..

ఇటీవల తొర్రూరులో ఏర్పాటు చేసిన ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన నేపథ్యంలో సభ వేధిక కూలడంతో హనుమండ్ల ఝాన్సీ రెడ్డి కాలు దెబ్బ తగిలి గాయం కావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించి చికిత్స తీసుకొని హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆమెను పరామ ర్శించేందుకు పాలకుర్తి నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానాలు, ప్రజలు నిత్యం హైదరాబాదుకు వచ్చి పలకరించడం జరుగుతంది. అయితే అక్కడి నుండి ప్రజలు ఇంత దూరం ఇక్కడికి రావడం ఝాన్సీ రెడ్డికి బాధనిపించి వారి దర్శనార్థం తొర్రూరులోని తన నివాసానికి ఝాన్సీ రెడ్డి రావడం జరిగింది. ఇక్కడికి నిత్యం ప్రజలు వచ్చి ఆమె యోగక్షేమాలు తెలుకుంటూ తోబుట్టువులా అప్యాతలు పంచుకుంటున్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి కార్యకర్తలతో మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే ప్రజాక్షేత్రంలోకి వస్తానంటూ కార్యకర్తలకు అండదండగా ఉంటానంటూ పాలకుర్తి ప్రజలకు ఆరు గారెంటీ ల సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు వివరించారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలకు గెలుపుకై పనిచేస్తానని గ్రామ గ్రామాల్లో తిరుగుతానని కార్యకర్తలు గెలిపించుకుంటానని ఝాన్సీ రెడ్డి అన్నారు, ఇలా నిత్యం పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు ఆత్మీయ సమ్మేళనాలు, పరామర్శలతో సందడి నెలకొన్నాయి.

# 30ఏళ్ల తర్వాత జన స్రవంతిలోకి

**హనుమకొండ బ్యూరో, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 14:**

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు, దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ, సౌత్ సబ్ జోనల్ బ్యూరోగా పనిచేస్తున్న కొడి మంజుల ఆలియాస్ నిర్మల వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట గురువారం లొంగిపో యారు. హనుమకొండలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలు వెల్లడించారు. వరంగల్ జిల్లా, ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన కొడి మంజుల ఆలియాస్ నిర్మల తండ్రి అప్పటి పీపుల్స్‌వార్ దళానికి సానుభూతి పరుడిగా పనిచేయడంతోపాటు, అన్నయ్య కొడి కుమార స్వామి ఆలియస్ ఆనంద్, దగ్గర బంధువు కొడి వెంకన్న ఆలియాస్ గొపన్న నర్సంపేట దళ కమాండర్‌గా పని చేసి ఇరువురు ఎదురుకాల్పుల్లో మరణించారు. వీరి మరణంతో పాటు, పీపుల్స్‌వార్ గ్రూప్ సిద్దాంతాలకు ప్రభావితమైన కొడి మంజుల పదవ తరగతిలోనే తన చదువును మధ్యలోనే నిలిపివేసి 1994 సంవత్సరం, జనవరి నెలలో సిపిఐ (ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూప్, నర్సంపేట దళంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళింది.

## అలుపెరుగని ఉద్యమంతో 30ఏళ్ల అనుబంధం..

అప్పటి నుండి కొడి మంజుల 1996 సంవత్సరంలో చేర్యాల దళం పనిచేగా, 1999 సంవత్సరంలో నర్సంపేట దళ కమాండర్ పెరం బుచ్చయ్య అలియాస్ సురేందర్‌ను వివాహం చేసుకుంది. ఇదే సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టడంతో పాటు, కొడి మంజుల భర్త సురెందర్ 2000 సంవత్సరంలో పోలీసుల ఏదుట లొంగిపోయాడు. కొడి మంజుల 2001 సంవత్సరంలో మాచర్ల ఏసోబు ఆలియాస్ జగన్ సారధ్యంలో ప్రెస్ టీం ప్రోటెక్షన్ ప్లాటూన్‌లో ఒక సంవత్సర కాలం పనిచేసి 2002 సంవత్సరంలో మహదేవపూర్ డిప్యూటీ దళ కమాండర్‌గా పనిచేసిన ఇదే సంవత్సరంలో డివిజినల్ కమిటీ మెంబర్ కుకటి వెంకటి ఆలియాస్ రమేష్‌తో వివాహమయింది. వైద్య చికిత్స కొసం మరో దళ సభ్యురాలితొ కల్సి భూపాల్‌పల్లి ప్రాంతానికి వచ్చిన కొడి మంజులను భూపాల్‌పల్లి పోలీసులు 2002, డిసెంబర్ 24వ తేదిన అరెస్టు చేసి జైలు తరలించారు. 2004 జైలు నుండి విడుదలైన కొడి మంజుల మరో మారు తిరిగి పీపుల్స్‌వార్ గ్రూప్‌తో సంబంధాలు కొనసాగిస్తూ అజ్ఞాతంలోకి వెళ్ళి మహదేవపూర్ దళ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టింది. 2005లో మహదేవపూర్,చేర్యాల, మహరాష్ట్ర సిరోంచ డిప్యూటీ కమాండర్‌గా పనిచేసింది. అంచలంచెలుగా ఎదుగుతూ దండకారణ్య కమిటీ మెంబర్‌గా 2007లో మణుగూరు దళకమాండర్‌గా పనిచేస్తున్న కొడి మంజుల మావోయిస్టు పార్టీ నాయకత్వం అదేశాల మేరకు దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ పరిధిలో ఏరియా కార్యదర్శి, వైద్య బృందానికి బాధ్యురాలిగా 2011 వరకు పని చేసింది. 2012 దర్బా డివిజనల్ కమిటీ సభ్యురాలిగా పనిచేసి,మరోమారు పార్టీ అధిస్టానం అదేశాల మేరకు 2017లో బస్తార్ డివిజనల్ కమిటీ సభ్యురాలిగా బదిలీ చేయడంతో పాటు, మైబిల్ పోలిటికల్ స్కూల్ బాధ్యురాలిగా పనిచేసి. 2022లో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా కొడిమంజుల బాధ్యతలు చేపట్టింది. కొడిమంజల తెలంగాణ, ఛత్తీస్‌గడ్ ప్రాంతాల్లో పాల్పడిన పలు నేరాల్లో నిందితురాలు ఉన్నారని సిపి తెలిపారు.

ఇందులో ప్రధానంగా 2013 సంవత్సరంలో దర్బా డివిజన్ పరిధిలోని జీరంఘాటి ప్రాంతంలో పోలీసులపై మావోయిస్టులతో కల్సి చేసిన దాడి చేసి 27 మంది పోలీసులను హత్య చేసిన సంఘటనతో పాటు, చిట్యాల నర్సంపేట, ఏటూరునాగారం, నెక్కొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో కొడి మంజుల నిందితురాలగా ఉన్నారు. 2021 సంవత్సరంలో కొవిడ్ కు గురైవ్వడంతో పాటు, పలు ఆరోగ్య సమస్యలు కారణంగా ఉద్యమంలో పాల్గొనడానికి శరీరం సహకరించక పొవడం అలాగే తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పురావాస పథకాల ద్వారా ప్రశాంతవంతమైన వాతావరణంలో తన కుటుంబ సభ్యులతో జీవించే కారణంగా కొడిమంజుల లొంగిపోతున్నట్లుగా పోలీస్ కమిషనర్ ప్రకటించారు. కాగా ప్రభుత్వం ప్రకటించిన 20లక్షల రూపాయల రివార్డు చెక్కును పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన కొడిమంజులకు అందజేసారు.


# పంచారామాలకు తొర్రూర్ డిపో నుండి ప్రత్యేక బస్సులు

## తొర్రూర్ టిఎస్ఆర్టిసి డిపో మేనేజర్ వి.పద్మావతి



తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 14

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ శైవ క్షేత్రాలైన పంచారామాలకు తొర్రూరు డిపో నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ వి పద్మావతి ఒక్రపకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17 వ తేదీ ఆదివారం బస్సులు బయలుదేరి పంచారామాలలో అయిన అమరావతి అమృతేశ్వరాలయం,భీమవరం లోని సోమేశ్వరాలయం, పాలకొల్లులోని క్షీర రామలింగేశ్వర ఆలయం, ద్రాక్షారామం లోని భీమేశ్వరాలయం సామర్లకోటలోని కుమారరామ భీమేశ్వరాలయం లను 18వ తేదీ సోమవారం కార్తీక పౌర్ణమి రోజున ప్రసిద్ధ శైవ క్షేత్రాలను దర్శించుకునే అరుదైన అవకాశం శివ భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసామని తెలిపారు. ఇందుకుగాను పెద్దలకు 1990, పిల్లలకు ఒక వెయ్యి పది రూపాయల బస్ ఛార్జిని నిర్ణయించినట్లు వారు తెలిపారు.ఇట్టి అవకాశాన్ని శైవ భక్తులు సద్వినియోగం చేసుకోనేందుకు జి. రజిత ఎస్టీఐ7382949420, సత్తయ్య 9989148206 సెల్ నంబర్లకు సంప్రదించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని డిపో మేనేజర్ వి పద్మావతి కోరారు.



## ఏఎంసి చైర్మన్ తిరుపతి రెడ్డికి సన్మానించిన అమిజ్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 14

మండల%శీ%లో ని చర్లపాలెం గ్రామానికి చెందిన హనుమాండ్ల తిరుపతిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అదే గ్రామానికి చెందిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీజ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ బషీరుద్దీన్ లు గురువారం వారికి జ్ఞాపికను అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ అమీజ్ మాట్లాడుతూ...విద్యావంతుడు, పరిపాలన పట్ల మక్కువ పదవికి వన్నె తెచ్చే సేవా తత్పరత గల సమర్థవంతమైన నాయకున్ని మార్కెట్ చైర్మన్ పదవి కి ఎంపిక చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీరెడ్డిలకు అభినందనలు తెలిపారు.అంతేకాకుండా వారు ఏది చేసిన సమర్థత, వినయ విధేయతలు, సేవా తత్పరతలను ప్రామాణికంగా చేసుకొని నిర్ణయాలు తీసుకుంటారని వారి నిర్ణయాలు హర్షించ దగ్గవిగా ఉంటాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి వెంట చర్లపాలెం గ్రామ అధ్యక్షులు ఎక్కటి నాగిరెడ్డి, మండల నాయకులు అద్దాల నరేందర్ రెడ్డి, పి రామచంద్ర, మహేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎద్దు మహేష్ తదితరులు ఉన్నారు..

## నేటి బాలలే రేపటి భావి భారత నిర్మతలు

### ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు.

### ఆటపాటలతో అలరించిన విద్యార్థులు.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 14:



నేటి బాలలే రేపటి భావి భారత నిర్మతలని, చిన్నారులకు మంచి సందేశం ఇచ్చిన, భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేత జంపన ప్రతాప్ అన్నారు. గురువారం బోయినపల్లి బాపూజీ నగర్ లోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో, పాఠశాల ప్రధానోధ్యాయులు ఆశీర్వాదం ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరయ్యారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్ర మాలతో అలరించారు. అనంతరం జంపన ప్రతాప్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. అదేవిధంగా పిల్లలందరికీ మిఠాయిలు చాక్లెట్స్ ను అందచేశారు.ఈ యొక్క ఉత్సవాల్లో ఉపాధ్యాయులు వాణిశ్రీ, పద్మావతి, సరిత, శోభారాణి, హరనాధ్, అనిత, సౌజన్య, మనీష, స్థానిక నాయకులు అజిత్ కళ్యాణ్, వరప్రసాద్, జాజుల క్రాంతి, కంపెల్లి శ్రీకాంత్, నర్సింహా పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి





### విజయ సంకల్ప మహాపాదయాత్రను జయప్రదం చేయండి.

### 1969 ఉద్యమకారులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ.

### డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 14:

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27. 28న కరీంనగర్ నుండి వేములవాడ వరకు, తెలంగాణ ఉద్యమకారుల విజయసంకల్ప మహా పాదయాత్రను జయప్రదం చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. సికింద్రాబాద్ లోని అమరవీరుల స్తూపం దగ్గర 1969 ఉద్యమకారుల చేతుల మీదుగా పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారని, తెలంగాణ ఉద్యమకారులను కూడా అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ మహా పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. మహా పాదయాత్ర ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టోళ్ళ సురేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బల్దేవ్ రెడ్డి, జానకి రెడ్డి, ప్రసాద్, జువాది శంకర్, గ్రేటర్ హైదరాబాద్ కరీంనగర్ దయానంద్, గ్రేటర్ ఉపాధ్యక్షులు వెంకట్ చారి, టీయూఎఫ్ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి తాదూరి గగన్ కుమార్, టీవీ ప్రతినిధి భాస్కర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గ్రేటర్ హైదరాబాద్ మీడియా కన్వీనర్ మీసాల ఎల్లేష్, రాంబాబు ముదిరాజ్, జగన్ యాదవ్, చంద్రశేఖర్, వీరస్వామి, విష్ణువర్ధన్, అనంతలక్ష్మి, శ్యామల, నాగజ్యోతి, నజరీన్, నాగలక్ష్మి, అరుణ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 14



విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టిఆర్ వికెవిఎస్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని టీఆర్ వికెవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి జాన్సన్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని డివిజన్ స్థాయి సర్వసభ్య సమావేశ%శీ%,డివిజన్ కమిటీ ఎన్నికలను ఆ సంఘం మహబూబాబాద్ రీజినల్ నాయకులు మోడం వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జాన్సన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న యూనియన్ టిఆర్ వికెవిఎస్ యూనియన్ అని అన్నారు. సంఘం డివిజన్,రీజినల్ నాయకులు కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేసి మెంబెర్ షిప్ పెంచే విదంగా పని చేయాలన్నారు. మెరుగైన పిఆర్సి, సింగిల్ మాస్టర్ స్కేల్, ప్రమోషన్ లు ఇప్పించిన ఘనత టిఆర్ వికెవిఎస్ యూనియన్ కే దక్కిందన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షులుగా సిహెచ్ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్,కార్యనిర్వాహక అధ్యక్షులుగా నాగమల్లు, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్సూర్, డివిజన్ అడిషనల్ సెక్రెటరీగా విద్యా రెడ్డి, తొర్రూరు డివిజన్ గౌరవ అధ్యక్షునిగా మోడం వెంకన్న,ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వి. రాందాస్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఎండి అక్బర్,రామ్ రెడ్డి,మహబూబాబాద్ రీజినల్ నాయకులు రవికుమార్, రవీందర్,మల్లారెడ్డి,నీలం శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గులాం రబ్బానీ, వరంగల్ జిల్లా రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు రాజ నరేందర్,రమేష్ బాబు, భూపాలపల్లి అధ్యక్ష, కార్యదర్శులు హరిప్రసాద్,అక్రమోద్దీన్, వివిధ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..

## గంజాయి సేవిస్తున్న వ్యక్తులను పట్టుకొని రిమాండ్ కు తరలించిన పోలీసులు


ఫోకస్ న్యూస్ ప్రతినిధి పైడులు నవంబర్ 14



దేవరుప్పుల మండలం, సింగరాజుపల్లి గ్రామానికి చెందిన జోగు అర్జున్,రచ్చ చందు ఇద్దరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారని సమాచారం రాగా వెంటనే అక్కడికి వెళ్లి వారిని గంజాయితో సహా పట్టుకోవడం జరిగిందని,వారి నుండి 50గ్రాముల గంజాయి,ఒక సెల్ ఫోన్, స్ప్లెండర్ బైక్ కూడా సీజ్ చేయడం జరిగిందని,ఈ కేసులో విచారణ చేసి వారిని రిమాండ్ కు తరలించడం జరిగిందని,కావున ఎవరైన గంజాయి సేవించిన,తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పాలకుర్తి సిఐ గట్ల మహేందర్ రెడ్డి హెచ్చరించారు.వారి వెంట దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నేడు శ్రీసోమేశ్వర ఆలయంలో "అఖండ జ్యోతి"







## హాజరు కానున్న ఉత్తరకాశి పీఠాధిపతులు, మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి


## ముస్తాబైన శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం

## అఖండ జ్యోతి దర్శనానికి భక్తులు తరలి రావాలి

## ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు

పాలకుర్తి నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 14

కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని దక్షిణ భారతదేశంలో అఖండ జ్యోతిని నిర్వహిస్తున్న మూడవ దేవస్థానం పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీ నర్సింహస్వామి ఆల యంలో శుక్రవారం 'అఖండజ్యోతి', గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు చేశారు. తిరువన్నామలై అరుణాచలం స్ఫూర్తితో పాలకుర్తి ఆలయ గుట్టపై 8 అడుగుల వెడల్పు, 4 అడుగుల ఎత్తులో ప్రత్యేంగా రూపొందిచిన భారీ ప్రమిదలో ఒక టన్ను నువ్వుల నూనె, ఆవు నెయ్యి, 2 క్వింటాళ్ల ముద్ద కర్పూరంతో అఖండజ్యోతిని వెలిగిస్తారు. వేలాదిగా తరలివచ్చే భక్తుల సమక్షంలో లక్ష దీపోత్సవం, గిరి ప్రదక్షిణ, అఖండజ్యోతి



5.00 గంటలకు ప్రారంభం అవుతుంది. అఖండజ్యోతిని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా ఉత్తరకాశి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరు కానున్నారు. అఖండ జ్యోతికి అవసరమై నూనె, వత్తులు, కర్పూరాన్ని భక్తుల నుంచి సేకరించారు. ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు బందోబస్తు, భక్తుల అవసరమైన ఏర్పాట్లు చేశామని ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు.



# డిజిటల్ మీడియా జర్నలిస్టుల ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 14

పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో డిజిటల్ మీడియా జాతీయ నాయకులు చందా శ్రీనివాస్ రావు,డిజిటల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ ల ఆధ్వర్యంలో మానుకోట డిజిటల్ మీడియా ఆవిర్భావ సభ, జెండా ఆవిష్కరణ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిజిటల్ మీడియా జాతీయ నాయకులు చందా శ్రీనివాస్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ సంయుక్తంగా మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులకు ఇప్పటివరకు తగిన న్యాయం జరగలేదని పేర్కొంటూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ డిఎంజేయూ సెప్టెంబర్ 20, 2024న హనుమకొండలో పురుడు పోసుకుందని తెలుపుతూ ఈనెల 17న మానుకోట జిల్లాలో డిజిటల్ మీడియా ఆవిర్భావ సభ, జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ ఆవిర్భావ సభకు డిజిటల్ మీడియా జర్నలిస్టు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యుజేహేస్ -143 జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల వినోద్ రెడ్డి, మీడియా ప్రతినిధులు యాకాంతం, మహమ్మద్ అమీర్, పెందోట కిషన్ రావు, యశ్వంత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా ప్రజా ప్రభుత్వం



## తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 14

మత్స్యకారుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం తొర్రూరు పెద్ద చెరువుతో పాటు మండలంలోని గోపలగిరి గ్రామంలో ఉన్న పెద్ద చెరువులలో మత్స్యశాఖ అధికారులతో కలిసి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ తో కలిసి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గంగపుత్రుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు,అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్ రేడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోని చెరువులలో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో మత్స్యశాఖ జిల్లా అధికారి బి.వీరన్న, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలువాల సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి, జీనుగా రవీందర్ రెడ్డి, గజ్జి దర్గయ్య, తొర్రూరు సొసైటీ అధ్యక్షులు శంకర బోయిన యాకన్న, ఉపాధ్యక్షులు గంధం చంద్ర మూర్తి,ప్రధాన కార్యదర్శి అలవాల రాము,గోపలగిరి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంగారబోయిన సుధాకర్, కార్య దర్శి పులిగుజ్జ మహేష్,అధికారులు విష్ణు, వేణు, శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయ కులు రెడ్డబోయిన మహేష్, పి. రామచంద్రు, హరికృష్ణ, పూర్ణచందర్, మురళి, మల్లయ్య, రవి, ఉపేందర్, యాకన్న, మురళి, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' రాష్ట్రస్థాయి క్రీడలలో కాజీపేట మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కాజీపేట(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 14

'స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ లో నిర్వహించిన "హ్యాండ్ బాల్" రాష్ట్రస్థాయి పోటీలో "గోల్డ్ మెడల్ "సాధించిన విద్యార్థి ఎస్కే మహిముద్ ఎంపీసి మొదటి సంవత్సరం చదువుతున్నాడు..ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పెరుండ్ల శిరీష విద్యార్థికి అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థులు ప్రతిభ కనబర్చడానికి ఎప్పటికప్పుడు వారిని తీర్చిదిద్దిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కాంబోజు రమేష్ ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయుల వేళ

మహబూబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 14



స్థానిక జిల్లా కేంద్రంలోని అనంతరం శివారు ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కటి బోధన చేశారు. డి ఐ ఓ గా జస్వంత్ , డీఈవోగా మెహెక్, ప్రిన్సిపాల్ గా కావ్య, ఉపాధ్యాయులుగా 30 మంది విద్యార్థులు స్వయం పాలన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థులు చిన్నతనం నుండి కష్టపడి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఉపాధ్యాయులుగా వ్యవహరించిన ఉపాధ్యాయులకు అభినందనలు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.